# ప్రెసిడెంట్

## అజ్జరపు హనుమంతరావు

"ఏమండీ, కాంతమ్మగారూ! ప్రొద్దుట్నుంచీ రెండుసార్లు కేకేశాను. పనిలో ఉన్నారా?" అంది పక్కింటి సుభద్రమ్మగారు. చెంబులు తోల్చుకుంటున్న కాంతమ్మగారితో.

"ఏనాటి పాపమో? మాయదారి పని ధ్యాసంలో ఏం చేస్తున్నానో నాకే తెలియటంలేదు. ఇవాళకూడా డబ్బు రాలేదు సుభద్రమ్మగారూ! అయినా, ఈ మాయదారి గవర్నమెంటు వాళ్ళని కూడా నమ్మలేకుండా ఉన్నామండీ.... కంచే చేను మేసింది! ఒకవైపు అప్పులాళ్ళు గోల చేస్తున్నారు. ఇహ ఆయన చూస్తే నామీద కారాలు, మిరియాలు నూరుతున్నారు...." అని

ఉస్సురంటూ .... "వస్తా .... బియ్యం ఎసట్లో పొయ్యాలి...." అంటూ, లోపలికి వెళ్ళిపోయింది కాంతమ్మగారు.

ఎసట్లో బియ్యంపోసి కుంపటి గాలి కెదురుగా తిప్పి మొహంమీద పట్టిన చెమటను చెంగుతో అద్దుకుని, పీట వాల్చుకుని కూర్చోబోయేసరికి బట్టల సాయిబు పిలుపు వినిపించింది.

"వెధవ! ప్రాణాలు తోడేస్తున్నాడు...." అని లోపల విసుక్కుంటూ....

"ఏం సాయిబూ! వచ్చేవా? రా.... రా.... కాసిని మంచినీళ్ళు పుచ్చుకుంటావా?" అంది. లేని నవ్వు తెచ్చుకుని, కాంతమ్మగారు బయటికొస్తూ.

"నీళ్ళొద్దు .... హేమీ వద్దు అండీ! నా దీనాకి నాకీ యిప్పించండి కాంతమ్మగార్! ఎంతాకాలం మీకీ వాయిదా వేస్తూవున్నార్! ఇయ్యాల తేల్చి పారేయండి! అన్నాడు సాయిబు కోపంగా.

"ఏం చెయ్యమంటావు సాయిబూ! నిన్ను పదిసార్లు తిప్పడం నాకుమాత్రం యిష్టమా చెప్పు? అయినా ఈ గవర్నమెంటు వాళ్ళుకూడా యిలా చేస్తే ఎలా? నెల్లాళ్ళక్రితం రావాల్సిన డబ్బు యీనాటిదాకా రాలేదు. రేపో మాపో




వచ్చేస్తుంది. వొచ్చే మంగళవారం యిలా వచ్చినపుడు కనిపించు. నీ రెండొందలు నీకిచ్చేస్తాను..." అంది నచ్చచెబుతున్నట్టు.

"హేమి మాటలండీ! పీఛే రెండు మంగలవారాల్కి వస్తే-ఆగే మంగల వారం అన్నార్! ఈ మంగలవారానికి వస్తే ఫిర్ ఆగే మంగల వారం అంటార్! యిలాంటి బేరాల్కి నాల్గు వస్తే నాది వ్యాపారం జరూర్ దివాలా ...! ఒక్కమాట కాంతమ్మ గార్! ఆగే మంగలవారానికి నసాం! డబ్బు పూర్తిగ సెల్లుబెట్టకపోతే ఊరుక్కోనేది కాదు! ఆపైన మీ యిష్టం...."

అంటూ, విసవిసా వెళ్ళిపోయాడు, బట్టల సాయిబు.

ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుంది కాంతమ్మగారు. "పోయేడమ్మా దిక్కుమాల్నోడు! ఒకటే గొడవ! వెధవ! పీడొదిలింది...." అంటూ మెటికలు విరచి, లోపలికొచ్చి తలుపేసుకుంది.

## 2

అన్నం వార్చి పక్కన పెట్టి, చిమ్నీలు తుడవడంలో నిమగ్నం ఐంది కాంతమ్మగారు.

అంతలో స్టీలు గిన్నెలవాడి పిలుపు వినిపించింది! చేస్తూ చేస్తున్నపని వదలి ఆత్రంగా బయటి కొచ్చింది.

"వచ్చేవా— దాసూ! రా ... లోపలికి రా—అన్నట్టు ఇడ్డెన్ల తపేలా పట్టుకొచ్చేవా మళ్ళీ మర్చిపోయావా?" అంటూ లోపలి కాహ్వానించింది రామదాసుని.

"తెచ్చానమ్మా మంచినీళ్ళ జగ్గు కూడా తెచ్చా తమకోసం స్పెసలుగా—" అంటూ రెండిట్నీ బయట పెట్టాడు దాసు. వాట్ని చూసి ఉక్కిరి బిక్కిరై పోయింది కాంతమ్మగారు.

"పాతికిడ్లీ ఒక్కసారి దిగుతాయమ్మగోరూ! తమరేం చూడక్కర్లా! ఖరీదు ఎనభయి రూపాయలు! జగ్గు చిన్నది కనుక యిరవై! మొత్తం వంద!!" అన్నాడు, రామదాసు గుక్కతిప్పుకోకుండా....

వెంటనే కాంతమ్మగారి ముఖం గొడుగులా ముడుచుకు పోయింది.

"ఏందమ్మగోరూ! వందేయిత్త

న్నారా? కావాలంటే బజార్లో వాకబు చేసుకోవచ్చు"

అదికాదు దాసూ—నీమీద నాకను మానం ఎప్పుడూ లేదు .. కాని .. యిప్పటికే నీకు మాట యేభయిదాకా యివ్వాలా? ఇప్పటిదాకా ఈ మాయ దారి గవర్నమెంటువాళ్ళు డబ్బు పంప లేదు .. మళ్ళీ యిప్పుడు....."

"అదేటమ్మగోరూ! యిప్పుడు డబ్బుసంగతి నే నెత్తానా? అదీ గాక తమరు దగ్గరుంటే నా డబ్బు యినప్పెట్టెలో ఉన్నట్టే! తమకి కావలసిన సరుకు తీసుకోండి డబ్బు సంగతి తర్వాత సూసుకుందాం"


అన్నాడు రామదాసు అభిమానం ఒలకబోస్తూ.

"మానాయినే! నామీద నీ కెంత నమ్మకం రామదాసూ! అన్నట్టు ఆ దస్తాం గిన్నెంత బన్నావూ?" అంది మరో గిన్ని చూపించి.

"ఎంతయితే నేటమ్మగోరూ? తమరు మనసు పడ్డారు! ఇక నాతట్టలో ఉంచుకోమన్నా ఉంచుకోను" అంటూ అదికూడా బయటపెట్టి,

"అమ్మగోరూ అవతలి వీధిలో సీతమ్మగోరు పిలుత్తుంటే వచ్చేసినా .. సీకటి పడబోవుంది ... వత్తా" అంటూ, గబగబా వెళ్ళిపోయాడు రామదాసు.

మనసులోనే రామదాసుని తెగ పొగిడింది కాంతమ్మగారు. పనులన్నీ ముగించుకుని, దీపం వెలిగించి ఏడు



గంటలైంది. ఏడు దాటితే తనకోసం చూడొద్దని చెప్పాడు తాసిల్దారుగారితో కొంపకెళ్తూ భర్త. మరో పావుగంట చూసి, ఆయనింక రాడని నిర్ధారణ చేసుకుంది

## 3

భోజనం ముగించి పక్కమీద వాలేసరికి ఎక్కడలేని ఆలోచనలు ఈగల్లా ముసురుకున్నాయి. ఇవ్వవలసిన బాకీలన్నీ ఒక్కసారి సింహావలోకనం చేసుకుంది. బట్టల సాయిబుక్కు రెండొందలు, స్టీలు గిన్నెల రామదాసుకి యివాళదాంతో కలుపుకుని మహాఅయితే మూడొందలు, బంగారానికి రెండువేలకంటె మించదు! చిల్లర మల్లరలన్నీ కలుపుకున్నా దాదాపు రెండువేల అయిదొందలు!! మహా అయితే పైన మరొక వంద! ఈ మాత్రందానికే ఎందుకింత యిదయి పోతున్నారో ఆ మనిషి? భర్త మీద



ఏకాంతవాసం కానీయండి, లేదా ఆత్మీయుల సరసన కానీయండి, మీకు ఆనందం కావాలి; పుష్టికరం, సజీవకరం అయిన మాధుర్యమే కోకా కోలా సారాంశం. ఎన్నటికీ సుఖము మొత్తని రుచి. మంచులాంటి చల్లని కోకా-కోలా త్రాగండి.

అడుగడుగున కోకా-కోలా,
ఆనందానికి కోకా-కోలా
కోకా-కోలా, కోకా-కోలా కంపెనీవారి రిజిష్టరు చేయబడిన ట్రేడుమార్కు.

**కోకా-కోలా**
**సాంగత్యం**
**బ్రతుకే ఒక**
**సారస్యం!**

Coca-Cola

ఎక్కడలేని చిరాకు కలిగింది కాంతమ్మగారికి. భర్తకీ, తనకీ పొద్దున్న జరిగిన ఘర్షణ మళ్ళీ జ్ఞాపకం వచ్చిందావిడకి. తను చేస్తున్న పనులన్నీ ఆయనకి దుబారాగానే కనిపిస్తాయి. కాని ఆయనకేం తెలుసు — తన బాధ? మొన్న పేరంటంలో తాసిల్దారుగారి పెళ్ళాం ఎంత గర్వంగా మాట్లాడిందని? తను యింట్లో కూడా పట్టు చీరలే కట్టుకుని తిరుగుతుందట! ఇంట్లో నీళ్ళు పోసుకోడానికి కూడా స్టీలు బిందెలే వాడుతారట! అంతా బడాయి!! మెళ్ళో వేసుకొచ్చిన చంద్రహారాలు చూపించి పన్నెండు కాసులని చెప్పింది గర్వంగా!! అసలు తనతో మాట్లాడితేనా? తను వాళ్ళాయన దగ్గర కొంపు గుమాస్తా భార్యనని ఎంత గర్వంగా చూసిందని! ఈసారి పేరంటంలో తను చేయించుకుంటున్న పదిహేను కాసుల చంద్రహారాలు చూపించి మొహం మాడగొట్టాలి! అసలావిడ వైపు చూడకుండానే ఎవరితోనో చెప్తున్నట్టు తను కొన్న స్టీలు సామాన్లు, పట్టు చీరెలు, బంగారం గురించి వసారాని కంచేలా ఏకరువు పెట్టాలి! .... ఈ గొడవలన్నీ ఆయనకేం తెలుస్తాయి? పిల్లలు లేనే లేరు, వయస్సు మళ్ళిపోతూంది. ఇప్పుడీ ఆడంబరాలన్నీ ఎందుకు! ఎవరు సంతోషించాలని ఒకటే గొడవ!! అయినా కడుపు చించుకుంటే కాలుమీద పడుతుందని, కాపరానికొచ్చి పాతికేళ్ళు దాటింది. ఓ ముద్దు ముచ్చట అని ఎప్పుడయినా ఏడిపించింది గనకనా? పండక్కీ పబ్బానికి కూడా ముతక చీరె, ముట్టెగాజులు!! ఈ నాటికేదో కాలం కలిసి డబ్బు వచ్చిందని నలుగురూ అమర్చుకుండా మని తాపత్రయ పడుతుంటే ఆ మనిషికి బోలు ఉక్రోషం!! అయినా తను నలుగుర్లోనూ గొప్పగా ఉంటే ఆయనకీ మాత్రం గర్వంకాదూ! ఆ మనిషి ఆమాత్రం ఆలోచించరేం? పైగా, యిప్పుడెందుకు? డబ్బు చేతిలో ఉన్నాక చూసుకోవద్దూ — అని మరో గొడవ!! డబ్బు పాకేమవుతుంది? అంతగా అయితే పెద్దక్కయ్య కొడుకు - బాచిగాడి మధ్యనే ప్లీడరు బోర్డు కట్టాడు—వాడి చేత ఒక్క నోటీసిప్పిస్తే డబ్బంతా కక్కుతారు!! ఏ వంటో — అప్పులు.... అప్పులు.... అని! పిరికి మనిషి!! డబ్బొచ్చేదాకా కూర్చుని, మళ్ళీ రేపే పేరంటమో వస్తే?? ఏముఖం పెట్టుకుని వెళ్ళేది!! ఇన్ని ఆయనకి చెప్పడానికి తల ప్రాణం తోకకి వస్తోంది!! అయినా ఈ గవర్నమెంటు వాళ్ళకి మాత్రం బుద్ధి ఉండక్కర్లా?? [illegible] పదిహేను వేలు బహుమతి వచ్చింది. ఇదిగో మీరు పంపిన నంబరు అని అప్పుడైనా తెలియపరిస్తే, పంపిస్తాం, [illegible] యిచ్చి అప్పుడే నెలదాటుతోంది!! మళ్ళీ యిప్పటి దాకా ఉత్తరం, పత్తాలేదు! పైగా గవర్నమెంటట [illegible]....

ఇలా సాగేయి కాంతమ్మగారి ఆలో



చనలు. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ ఏ అర్ధరాత్రికో నిద్రపోయింది.

## 4

తెల్లవారింది....

కాలకృత్యాలు పూర్తిచేసుకుని, వంట చెయ్యడానికి పొయ్యిరాజేస్తున్న కాంతమ్మగారికి బంగారంకొట్టు రమణయ్య గొంతు వినిపించింది....

"వచ్చారా! రండి....రండి....మీ మాటే అనుకుంటున్నాను. నగ తెచ్చారా?" అంటూ రమణయ్యగార్ని లోనికి ఆహ్వానించింది, కాంతమ్మగారు.

"ఆహా! మీరు ఫలానా రోజని చెప్పడం, కాకపోవడమూనా!" అంటూ జేబులోంచి పొట్లాంతీసి ఆవిడ చేతిలో పెట్టాడు, రమణయ్య.

ఆత్రంగా పొట్లాం విప్పి చంద్రహారాలుతీసి గబగబా మెళ్ళో వేసుకుంది, కాంతమ్మగారు. అదరాబాదరాగా లోపలికెళ్ళి చూసుకుని మురిసిపోయింది.

"ఈ దెబ్బతో ఆ తాసిల్దారుగారి పెళ్ళాం పొటకట్టు" అనుకుంది మనసులో. అంతలోనే రమణయ్యసంగతి జ్ఞాపకం వచ్చింది. బయటికొచ్చి,

"రమణయ్యగారూ! షావుకారితో కలిపి ఎంతయింది దీనికి?" అంది.

"మొత్తం పదిహేను కాసులు కదమ్మా! అంతా కలిసి పంథొమ్మిది వందలైంది. చూడండి .. మీరుచెప్పిన ప్రకారం నాలుగు రోజులాగడానికి నాకేం అభ్యంతరంలేదు. నేను కూడా మీ కంగారుచూసి మరో దగ్గర పట్టుకొచ్చాను. వారం రోజుల్లోపుగా డబ్బివ్వకపోతే అవతల నాకుమాటొస్తుంది! మీకు డబ్బు రాగానే ముందు నా మాట మర్చిపోకండి...."

అన్నాడు, రమణయ్య.

"ఎంతమాట!! అయినా ఆ గవర్నమెంటుకు బుద్ధి లేకపోయిందిగాని, అసలు డబ్బిచ్చే తీసుకుందును బాబూ! మీ డబ్బు వారంలోగా ఇస్తాగా...." అంది, కాంతమ్మగారు.

"సరే....వస్తానమ్మా...." అంటూ వెళ్ళిపోయాడు రమణయ్య.

# 5

భర్త రాగానే ముందు నగ చూస్తే మళ్ళీ ఘర్షణ ప్రారంభిస్తాడేమోనని దాన్ని తీసేసి పెట్టెలో పెట్టి తాళం వేసేసింది, కాంతమ్మగారు. వంటపూర్తిచేసి భర్త రాకకోసం ఎదురు చూస్తూ కూర్చుంది. పదకొండు గంటలయ్యేసరికి పరబ్రహ్మంగారు రానే వచ్చారు....

స్నానం, భోజనం ముగించి పడక కుర్చీలో కూర్చున్నారు పరబ్రహ్మంగారు. తమలపాకులందిస్తున్న భార్య ముఖంలోకి పరీక్షగా చూస్తూ, "ఏమేఁ! ఇవాళేమన్నా అప్పు బేరాలు చేశావా మళ్ళీ?"

అన్నారు, కొంచెం కోపంగా. నగ సంగతి చెబుదామనుకున్న కాంతమ్మగారు ఆ ప్రసక్తి మానుకుని-

"అవునులెండి! మీ కంత యిదిగా ఉంది! అప్పు—అప్పని తెగ యిదై పోతున్నారుగాని, ఆ డబ్బురాగానే ఈ అప్పులన్నీ ఉండమన్నా ఉంటాయా? ఆ తరువాత నేను పైసా ముట్టుకుంటే ఒట్టు!! డబ్బంతా ఏం చేసుకుంటారో చేసుకోండి...." అంది నిష్ఠూరంగా.

"ఆఁ....! ఈ మొహానేఁ!! డబ్బు ముట్టుకోనిది...." అంటూ, వేళాకోళం చేశారు, పరబ్రహ్మంగారు- కళ్ళుమూసుకుని....

"చూస్తారుగా...." అంటూ భోజనం చేయడానికి వంటింట్లోకి వెళ్ళిపోయింది, కాంతమ్మగారు, ఏదో గొణుక్కుంటూ....

# 6

"పోస్ట్" అన్న కేకవిని మాగన్నుగా నిద్రపోతున్న పరబ్రహ్మంగారు ఉలిక్కిపడి లేచారు....గడపమీద చెంగువేసుకుని పడుకున్న కాంతమ్మగారు చివాల్న లేచి ఒక్క అంగలో బయటి కొచ్చింది. రిజిష్టరు కవరు ఆవిడ చేతిలోపెట్టి పరబ్రహ్మంగారి దగ్గర సంతకం తీసుకుని వెళ్ళిపోయాడు, పోస్ట్‌మాన్.

"ఏమండీ? ఎక్కడనుంచి? గవర్నమెంటువాళ్ళ దగ్గర్నుంచేనా?" అంది, ఆదుర్దాగా కాంతమ్మగారు, భర్త దగ్గర కొచ్చి....కవరందిస్తూ.

కవరు అటూ యిటూ తిప్పిచూసి, సంతోషంగా...."ఆహా! లక్షణంగా వాళ్ళ దగ్గర్నుంచే! అంటూ, ఆదుర్దాగా లోపలి కాయితాలు బయటికిలాగి చింపి పరీక్షగా చూసిన పరబ్రహ్మంగారు నిశ్చేష్టుడై పోయాడు....




"ఏమండీ! యివన్నీ చెక్కులేనా? ఎంత బాగున్నాయో చూడండి! ఆహా.... ఆ సింహం తల ఆదీ.... అంతా లక్ష్మి కళ! ఏమండీ .... ఏమిటలా అయిపోయారు...." అంది. భర్తని కుదుపుతూ కాంతమ్మగారు. అంత డబ్బుచూసి ఒక్కమారుగా కొయ్యబారి పోయాడేమోనని ఆవిడ ఉద్దేశం!!

"ఏమిటే! నా శ్రాద్ధం! నీ పిండాకూడూను. పద .... యిద్దరం కలిసి గంగలో దూకుదాం...."

అగ్గిమీద గుగ్గిలం ఐపోయారు పరబ్రహ్మంగారు.

"ఏమిటండీ అసలు సంగతేమిటి? వాళ్ళు లక్షణంగా చెక్కులు పంపుతేను?"

"చెక్కులుగావే వెర్రిపీనుగా! సేవింగు సర్టిఫికెట్లు! డబ్బయితే దుబారా చేస్తామని యివి పంపారు. ఐదేళ్ళదాకా యివి మారవు...." అన్నారు, పరబ్రహ్మంగారు అయోమయంగా....

నిశ్చేష్టురాలై పోయింది కాంతమ్మగారు. బట్టల సాయిబు, స్టీలు గిన్నెల రామదాసు, బంగారంకొట్టు రమణయ్యల రూపాలు గోడమీద భయంకరంగా కనిపిస్తూ ఉంటే అలానుంచుండి పోయింది స్థాణువులా....

*

---

కోర్టులో సాక్ష్యం చెప్పడానికొచ్చిన ఒక వామనావతారుడైన లాయర్ని కించపరచాలని క్రాసుపరీక్ష చేస్తున్న రావణాసురుడిలాంటి లాయరు.

"మీ వృత్తి ఏమిటి?"

"నేను లాయర్నండి!"

"గుప్పిటతో పట్టుకొని నిన్ను నా కోటుజేబులో పెట్టుకోవచ్చును. నువ్వు లాయరు నేమిటయ్యా!"

"పెట్టుకోవచ్చండి. కాని అప్పుడు మీ బుర్రలో కంటే మీ కోటుజేబులో ఎక్కువ 'లా' ఉంటుందండి' అని త్రిప్పికొట్టాడు వామనావతారుడు.